ఆదర్శ విద్యార్థినికి మద్రాస్ ఐఐటీలో సీటు

ఐఐటీ మద్రాస్‌లో నీటు సాధించిన విద్యార్థిని కిరణ్

శంషాబాద్ రూరల్, జూలై 18: శంషాబాద్ మండలం పాలమాకుల లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థిని కిరణ్ ఇంటర్మీడియట్ ఎంపీసీ మార్చి 2024లో పూర్తి చేసింది. కాగా ఆమెకు ఐఐటీ మద్రాస్ కళాశాలలో సీటు లభించిన్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ విష్ణుప్రియ తెలిపారు. పాఠశాలలో చదివిన విద్యార్థినికి మద్రాస్ బీఎస్ డాటా సైన్స్‌లో సీటు రావడం పై సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటికే మా పాఠశాలలో విద్యార్థులు చదువులో రాణిస్తున్నారని తెలిపారు.

నేతన్నల రుణాలన్ని మాఫీ చేయాలి

హిమాయత్‌నగర్, జూలై 18: రాష్ట్రంలోని సహకార సంఘాలు, చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలన్నింటిని మాఫీ చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు టి.వెంకట్రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు రూ.2లక్షల రుణాల మాఫీ చేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. చేనేత పవర్‌లూమ్ పరిశ్రమ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. సరైన పనులు లేక కార్మికులు అత్యంత దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం తర్వాత ఎంతో ప్రాధాన్యత గల చేనేత రంగానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి నేతన్నలకు చేతినిండ పని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

డంపింగ్ యార్డు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ

నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ

మణికొండ, జూలై 18: నార్సింగి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నిధులను కేటాయించి అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డు కౌన్సిలర్ యాదమ్మ, 5వ వార్డు కౌన్సిలర్ శివారెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డిలతో కలిసి రూ.70లక్షలతో నార్సింగి మున్సిపాలిటీ డంపింగ్ యార్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నార్సింగి మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తేవాలన్నారు. వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో గతుకుల రోడ్లకు మరమ్మతు

మణికొండ, జూలై 18: ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు ది సిటిజన్స్ కౌన్సిల్ ఉప కార్యదర్శి బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. ఈవీవీకాలనీ ఉపాధ్యక్షుడు గంటా రామోహన్, కార్యదర్శి షేక్ ఆరీఫ్ మొహమ్మద్, కోశాధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో గతుకులమయమైన రోడ్లకు మరమ్మతులు చేయాలని ఉపేంద్రనాథ్‌రెడ్డికి విన్నవించగా.. గురువారం మరమ్మతు పనులను తన సొంత నిధులతో ప్రారంభించారు. పనులను మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, ఏఈ సంజీవరెడ్డి, పర్యావరణ ఇంజినీర్ సంపత్ పనులను పర్యవేక్షించారు. ఈవీవీకాలనీ నుంచి బటర్‌ఫ్లై కూడలితో పాటు అన్యకాలనీ వరకు మరమ్మతు చేయిస్తానని ఉపేంద్ర నాథ్ తెలిపారు. కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ బిట్లు పద్మారావు, 8వ వార్డు కౌన్సిలర్ ఆలస్యం నవీన్‌కుమార్, ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావు, సామాజిక కార్యకర్త సురేఖ మహేశ్‌గౌడ్, కాలనీవాసులు వంశీ, అహ్మద్ అల్ మొహమ్మది, విష్ణు, షమీం, బాబు హిల్స్, కాలనీ అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

ఈవీవీకాలనీలో రోడ్ల మరమ్మతు పనులను చేయిస్తున్న బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్‌నగర్‌లోని మఖ్దుం భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పల్లా నరసింహారెడ్డి

హిమాయత్‌నగర్, జూలై18: రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సమాఖ్య బాధ్యుడు పల్లా నరసింహారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా రామ్మూర్తినాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.అంజయ్యనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దుం భవన్‌లో సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అదాని, అంబానీలకు లబ్ధి చేకూర్చేందుకే కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందే తప్ప, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం పాట నిర్వహిస్తున్నారని అన్నారు. తక్షణమే వేలం పాటను రద్దు చేసి సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాకులను అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి రమేశ్‌నాయక్, నాయకులు శంకర్‌నాయక్, రాంచందర్, స్వరూపబాయి, రమాదేవి, శంకర్, లింగానాయక్, శివ, భరత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తుల పరిశీలన

దరఖాస్తుదారుల పత్రాలను పరిశీలిస్తున్న ఉప కమిషనర్ రవికుమార్

బండ్లగూడ, జూలై 18: రాజేంద్రనగర్ వార్డు కార్యాలయంలో ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తు చేసుకొనేందుకు వచ్చిన లబ్ధిదారుల వద్ద ఉన్న దరఖాస్తు ఫారాలను గురువారం రాజేంద్రనగర్ ఉప కమిషనర్ రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన పథకాలు అమలు చేసేందుకు తమవంతు కృషి చేస్తున్నామని అన్నారు. అన్ని వార్డుల వద్ద ప్రజాపాలన కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. పేదల కోసం ప్రభుత్వం అందించే పథకాలను లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని డీసీ పేర్కొన్నారు.

పథకాల పేరు మార్చిన ఘనత కాంగ్రెస్‌ది

పిరంచెరువులో మొక్కలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మాలతి

బండ్లగూడ, జూలై 18: వన మహోత్సంలో భాగంగా పిరంచెరువులో గురువారం కార్పొరేటర్ మాలతీనాగరాజ్ ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రవేశపెట్టిన హరితహారంలో నాటిన మొక్కలతో రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహద పడుతుందన్నారు. గత ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో మొక్కలను నాటుతున్నారని తెలిపారు. పథకాలు అన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినవే అని, కానీ వాటికి పేరు మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

హోరాహోరీగా మాన్‌సూన్ రెగెట్టా చాంపియన్‌షిప్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ వేదికగా 15వ మాన్‌సూన్ రెగెట్టా పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. పోటీల నాలుగో రోజు గురువారం అన్ని విభాగాల్లో రెండేసి రౌండ్ల రేసులు నిర్వహించారు. బాలుర ఐఎల్‌సీ-4 విభాగంలో మధ్యప్రదేశ్‌కు చెందిన ఏకలవ్య బాతం అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఇదే కేటగిరీలో అక్షత్(మధ్యప్రదేశ్), కృష్ణదివాకర్(మైసూర్) రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. మరో వైపు అండర్-16 అప్టిమిస్ట్ ఫ్లీట్ విభాగంలో తెలంగాణకు చెందిన గోవర్ధన్ టాప్‌లో కొనసాగుతున్నాడు. 8,9 రౌండ్ రేసుల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన గోవర్ధన్ పసిడి పతకం దిశగా దూసుకెళుతున్నాడు. రాష్ట్రానికే చెందిన దీక్షిత 9వ రేసులో 14వ స్థానం నుంచి దూసుకొచ్చి ఆశ్చర్యపరిచింది. అండర్-18 అంతర్జాతీయ 420 మిక్స్‌డ్ డబుల్స్‌లో వైష్ణవి, శ్రవణ్, తనూజ, గణేశ్ జోడీలు తొలి రెండు స్థానాలను నిలబెట్టుకున్నాయి.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 18: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ తెలిపారు. మహవీర్ ఇంజినీరింగ్ కళాశాలలో డ్రగ్స్, మత్తు పదార్థాల అనర్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని చదవాలన్నారు. చెడు అలవాట్లకు బానిసలు కావద్దని కోరారు. కుటుంబ సభ్యులతో సంతోషకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హామీలను త్వరితగతిన నెరవేర్చాలి

కాంగ్రెస్ నాయకుడికి వినతిపత్రం అందజేస్తున్న ఆశవర్కర్లు

బండ్లగూడ, జూలై 18: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ క్యాంపు కార్యాలయం ఎదుట ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే లేకపోవడంతో అందుబాటులో ఉన్న కాంగ్రెస్ నాయకుడు ఇంద్రాపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా సీఐటీయూ జాజాల రుద్రకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి రామ్మోహన్‌రావు, సీఐటీయూ తెలంగాణ ఆశవర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత, గండిపేట మండల నాయకురాలు లత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జంగయ్య, సుజాత, శంకరమ్మ, అరుణ పాల్గొన్నారు.

ఆర్.నారాయణమూర్తికి పరామర్శ

ఆర్.నారాయణమూర్తితో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావు

ఖైరతాబాద్, జూలై 18: ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు, నటుడు ఆర్. నారాయణమూర్తి నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావు, మాజీ ఎంపీ వి. హన్మంతరావు గురువారం నారాయణమూర్తిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్, సినీ గాయకుడు అర్జున్, నిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ ఉన్నారు.

యువకుడు అదృశ్యం

మల్కాజిగిరి, జూలై 18: మతి స్థిమితంలేని యువకుడు అదృశ్యమైన ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఉత్తంనగర్‌కు చెందిన నాగేశ్ (37) గురువారం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు రాత్రికి ఇంటికి రాలేదు. దీంతో ఆయన కోసం కుటుంబ సభ్యులు అన్ని ప్రాంతాలు వెతికినా ఆచూకీ దొరక లేదు. భార్య స్వరూప పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆలిండియా నావిక క్యాంప్‌లో విద్యార్థుల ప్రతిభ

నారాయణగూడలోని కాలేజీ ఆవరణలో ఎన్‌సీసీ విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

హిమాయత్‌నగర్, జూలై 18: నారాయణగూడ బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఎన్‌సీసీ విద్యార్థులు ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ఆలిండియా నావిక సైనిక్ క్యాంపు పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచారు. ఎన్‌సీసీ క్యాడెట్ ఆఫీసర్ దేవయ్య నేతృత్వంలో శిక్షణ పొందిన విద్యార్థులు పలు అంశాల్లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించారు. ఎన్‌సీసీ విద్యార్థులు లక్ష్మి సెయిలింగ్, రిగ్గింగ్‌లో రెండు బంగారు పతకాలు, హెల్త్, హైజీన్‌లో రెండు కాంస్య పతకాలు, వీరేశ్ బోట్ పుల్లింగ్, హెల్త్, హైజీన్‌లో రెండు వెండి పతకాలు, శివసాయి డ్రిల్, బోట్ పుల్లింగ్‌లో రెండు వెండి పతకాలు, హర్షిత బోట్ పుల్లింగ్‌లో ఒక వెండి పతకాన్ని సాధించారు. పతకాలు సాధించి కాలేజీకి మంచి గుర్తింపును తీసుకొచ్చిన ఎన్‌సీసీ విద్యార్థులకు గురువారం నారాయణగూడలోని కాలేజీ ఆవరణంలో అభినందన కార్యక్రమం జరిగింది.

తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిష్ట్ ఆదేశాల మేరకు అకాడమీలో గురువారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మేయర్ లతాప్రేమగౌడ్ విచ్చేసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పోలీసులు అకాడమీలోని ఖాళీ స్థలాల్లో మొక్కలను నాటేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

– బండ్లగూడ

50శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలి

బండ్లగూడ, జూలై 18: ప్రభుత్వం వెంటనే 50 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని ప్రకటించాలని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు కె.గోవర్ధన్‌యాదవ్ పేర్కొన్నారు. పీఆర్‌టీయూటీఎస్ రంగారెడ్డి జిల్లా శాఖలో సభ్యత్వ నమోదు వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. రాజేంద్రనగర్ మండల పరిధిలోని శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నంబర్ 11, 12లను సవరించి బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పీఎస్‌హెచ్ ఫోస్ట్ కల్పించాలన్నారు. 10వేల పీఎస్‌హెచ్ఎం పోస్టులను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు ప్రారంభం

జూబ్లీహిల్స్, జూలై 18: ఖైరతాబాద్ మండలంలోని శ్రీరాంగనగర్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదును గురువారం సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు బి.మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం కాంతయ్య, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం వీరకుమారి, మండల ప్రధాన కార్యదర్శి చంద్రారావ్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీదేవి, ఉపాధ్యక్షురాలు దుర్గాదేవి, కార్యదర్శి నాగమణి, రాముడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

కాళీమందిర్ ప్రధాన రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా పిల్లర్లు వేస్తున్న నిర్మాణదారుడు

కబ్జాకు పాల్పడితే చర్యలు

బండ్లగూడ: జీహెచ్ఎంసీ స్థలాలను కాబ్జా చేసేందుకు యత్నిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్ హెచ్చరించారు. ఉప్పర్‌పల్లి వెంకటేశ్వరకాలనీలో సెప్టిక్ ట్యాంక్ స్థలాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ప్రీకాస్ట్ వాల్‌ను నిర్మించి కబ్జాకు యత్నించారు. కాలనీవాసులు గమనించి రాజేంద్రనగర్ అధికారులకు ఫిర్యాదు చేశారు. జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్ వెంటనే రంగంలోకి దిగి టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి కబ్జాకు గురైన స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎక్కడైనా జీహెచ్ఎంసీ స్థలాలు కబ్జాకు గురైనట్టు తెలిస్తే.. తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

బండ్లగూడ, జూలై 18: బండ్లగూడ జాగీర్ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్రకు కార్పొరేటర్ సాగర్‌గౌడ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇటీవల కాలంలో బండ్లగూడ జీఆర్‌కే గార్డెక్‌కు ఎదురుగా ఉన్న స్థలంలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా భవనం నిర్మించేందుకు పిల్లర్లను వేస్తున్నారని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణం అని తెలిసినా అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే అధికారులు అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకొని కార్పొరేషన్ ఆదాయానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేదంటే సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామని అన్నారు.

సెప్టిక్ ట్యాంక్ స్థలాన్ని పరిశీలిస్తున్న రాజేంద్రనగర్ ఉప కమిషనర్ రవికుమార్

చిన్ననాటి నుంచే ప్రకృతి పరిరక్షణపై అవగాహన

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 18: విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రకృతి పరిరక్షణ కోసం అవగాహన పెంచుకోవాలని పయోనీర్ కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ ఎస్.ప్రమోద్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.సాకేత్ రెడి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి టీఎన్‌జీవోస్‌కాలనీలో పాఠశాల ఆధ్వర్యంలో ప్రకృతి సంరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు వాటిని సంరక్షించడానికి విద్యార్థులను చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ వెంకట రంగారెడ్డి, బి.సుధీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్ కాలనీలో ప్రకృతి సంరక్షణ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

PUBLIC NOTICE

The General public is hereby informed that my client M/s. Rama wire industries Rep. by its partner Sri Ratik Agarwal S/o. Sri Rajendra Agarwal has entered into an **Agreement of Sale** to purchase all that Plot No.A-20 (APIE Code No.1080F) admeasuring 4,427.42 Sq.Yards, along with building constructed thereon situated at Assisted Private Industrial Estate, Balanagar, Medchal-Malkajgiri District, Telangana, bounded by, **North:** M/s. Veljan Hydrair Pvt. Ltd., **South:** M/s. Sundershila Pvt. Ltd., **East:** M/s. AP Pencil Factory, **West:** Road, from its owners **M/s. TICO MACHINES PRIVATE LIMITED,** Rep. by Prsent Director C. Hemalata W/o. Dr. C. Radha Krishna and Sri C. Sridhar S/o. Sri Dr. C. Radha Krishna. If any person(s) have any claim, right, title or interest over the above said property they shall contact the undersigned with all relevant documents within (7) days from the date of this notice or else my client will proceed to complete the registration of sale deed and thereafter any objection or claim whatsoever in nature shall not be entertained and deemed as waived off.

M/s. Shyam Sunder Agarwal & Sukhraj
Advocate
H.No.12-1-274, Asif Nagar,
Kummarwadi, Hyderabad.
Cell No.9177019888